


## గ్లోబల్ హాస్పటల్ - ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక
కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన శృంగార కథ

"ఏమండీ!" గారంగా పిలిచింది అనూష అప్పుడే తలంటు పోసుకుని వచ్చిన వసంత్ తల తుడుస్తూ.
"చిత్తం! చెప్పండి ఏమిటో" అన్నాడు నాటకీయంగా వసంత్.
"అది కాదండీ, మీరు క్యాంప్‌కి వెళ్లి తీరాలా?" అడిగింది అనూష.

# మధురమైన విరహం

పి. నీరజ





"ఈసారికి తప్పదు అనూ, అయినా ఇది మామూలుగా క్యాంప్ కాదు. ప్రమోషన్ వచ్చింది కదా! దానికి సంబంధించిన ట్రైనింగ్. ఎంత పది రోజులేగా వచ్చేస్తాను. అంతవరకూ నీకు తోడుగా మా అమ్మ వస్తానందిగా" అన్నాడు వసంత్.

"అది కాదండీ, ఎవరు ఉన్నా మీరు లేకుండా ఒక్కరోజు కూడా ఉండడం నా వల్ల కాదు, మీరే చెప్పండి. మిమ్మల్ని వదిలి ఉండలేకే కదా అమ్మ వాళ్లింటికి వెళ్లినప్పుడు కూడా వాళ్లు ఎంత బ్రతిమాలినా కూడా ఉండమని మీతో వచ్చేస్తాను" అంటున్న అనూషని చూసి,

"నేను మాత్రం నిన్ను వదిలి ఉండగలనా, అనూ! ఇది చాలా ఇంపార్టెంట్ ప్లేజ్ అర్థం చేసుకోవా, నా బంగారు తల్లికదూ!" అంటూ అనూషని బుజ్జగించడానికి ప్రయత్నించాడు వసంత్.

అనూష, వసంత్‌ల పెళ్లి జరిగి సంవత్సరం కావస్తోంది. ఇద్దరికీ ఒకరంటే ఒకరికి ప్రాణం. ఇప్పట్లో పెళ్లే వద్దని గొడవచేసిన వసంత్ పెళ్లిచూపుల్లో అనూషని చూడగానే ఆమె అందానికీ అణకువకీ ముగ్ధుడై పెళ్లంటూ చేసుకుంటే ఆమెనే చేసుకుంటానని కట్నం లేకుండా మరీ చేసుకున్నాడు.

అనూష బంగారు బొమ్మ. పచ్చటి ఒంటిరంగు, పెద్ద, పెద్ద కళ్లు, కోటేరులాంటి ముక్కూ అన్నీ కలిసి నడిచి వస్తున్న బంగారు తీగెలా ఉంటుంది. భార్యని కాలు కింద పెట్టనివ్వకుండా అడుగేస్తే కందిపోతుందేమో అన్నంత అపురూపంగా చూసుకుంటాడు వసంత్. అనూష కూడా అంతే వసంత్‌ని విడిచి క్షణమైనా ఉండలేదు. వసంత్ తోటే ఆమె లోకం. అలాంటిది ఇప్పుడు ఏకంగా పదిరోజులు ట్రైనింగ్‌కి వెళ్తానంటే అనూషకి బెంగ వచ్చేస్తోంది. అసలు వసంత్‌కి క్యాంప్‌లు ఉండే ఉద్యోగంకాదు గానీ ఈ మధ్యనే ప్రమోషన్ వచ్చినందువల్ల ఈ ట్రైనింగ్ తప్పనిసరి. లేకుంటే ప్రమోషన్ వదులుకోవల్సిందే.

"అనూ! నేను ఆఫీసుకు వెళ్లి వస్తాను. సాయంకాలం ఒక అరగంట లేట్‌గా వస్తాను కంగారుపడకు" అంటూ అనూషని దగ్గరకి తీసుకుని ప్రేమగా నుదుటిమీద ముద్దుపెట్టుకుంటూ చెప్పాడు వసంత్.

"అలాగే" అంటూ వసంత్‌ని పంపి తలుపువేసి వచ్చి సోఫాలో కూర్చుని, అసలు ఈయన ఆఫీసుకి వెళ్లి వచ్చేవరకే కళ్లలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తుంది తను. అలాంటిది ఏకంగా పదిరోజులు వదిలి ఉండగలదా తను అనుకుంటూ ఆలోచిస్తున్న అనూషకి తమకి ఎదురుగా ఉన్న అపార్టుమెంట్‌లోంచి నవ్వులు వినబడి వెళ్లి తలుపుతీసి చూసింది.

ఎదురు వాటాలోని అతను క్యాంప్‌కి వెళ్తున్నాడులా ఉంది. నవ్వుతూ టాటా చెపుతోంది ఆమె. ఆమె పేరు కీర్తి. అక్కడికి వచ్చి నాలుగు నెలలయింది. ఈ మధ్యనే పరిచయమైంది. వాళ్లకీ కొత్తగా పెళ్లయిందిట. వాళ్లు ఇక్కడికి వచ్చినప్పటినుండీ గమనిస్తోంది అనూష. అతను చేసేది మెడికల్ రిప్రజంటేటివ్ ఉద్యోగంట. నెలకి పదిహేను రోజులు క్యాంప్‌లోనే ఉంటాడు. అసలు అన్నిరోజులు ఒకళ్లని విడిచి ఒకళ్లు ఎలా ఉంటారో అర్థం కాదు తనకి. ఆ విషయమే ఆమెను అడుగుదామనుకుంటుంది. కానీ స్వతహాగా తక్కువగా మాట్లాడే స్వభావం అవటంవల్ల, ఇతరుల విషయాలు మనకెందుకులే అన్నట్లు ఉండిపోయింది. ఆమె అలా ఆలోచనల్లో ఉండగానే

అనూషగారూ ఏమి చేస్తున్నారు? పని అయిందా? వసంత్‌గారు ఆఫీసుకు వెళ్లిపోయారా అంటూ పలకరించింది కీర్తి.

ఆ.. ఆ... ఇప్పుడే వెళ్లారు. లోపలికి రండి అంటూ ఆహ్వానించింది అనూష.

మీ ఇల్లు చాలా అందంగా అలంకరించారు. మీలాగే మీ అభిరుచి కూడా చాలా బాగుంది అంది కీర్తి.

థాంక్స్ అంటూ మొహమాటంగా నవ్వింది అనూష.

ఈ మధ్య అసలు మీతో మాట్లాడడమే కుదరలేదు. కొత్తగా కాపురం పెట్టాము కదా! ఎవరో ఒకరు రావడం సరిపోతోంది అంది కీర్తి.

కాసేపు ఆ కబుర్లూ, ఈ కబుర్లూ చెప్పుకున్న తర్వాత మీవారు క్యాంప్‌కి వెళ్లినట్లున్నారు అడిగింది అనూష.

అవును అనూషగారు ఆయన మెడికల్ రిప్రజెంటేటివ్ కదా! అందువల్ల నెలలో సగం రోజులు ఊర్లు తిరగడమే సరిపోతుంది. అంటున్న కీర్తితో

మరి అన్ని రోజులు ఆయన్ని వదిలి ఒక్కరూ ఎలా ఉంటారు? మీకు కొత్తగా పెళ్లయింది కూడా కదా అని అడుగుతున్న అనూషని నవ్వుతూ చూసింది కీర్తి. తప్పదు కదండీ మరి ఏం చేస్తాం చెప్పండి. ఆయన ఉద్యోగం గురించి, ఈ క్యాంప్‌ల గురించి తెలిసే పెళ్లి చేసుకున్నాను కదా! అయినా ఆయన అలా వెళ్తారన్న మాటేగానీ ఆయన ధ్యాస అంతా నామీదే ఉంటుంది ఆయన మనసు నా దగ్గర వదిలి, నా మనసు ఆయనతో తీసుకెళ్తారు. రోజూ ప్రొద్దుట, సాయంత్రం వీలు దొరికినప్పుడల్లా ఫోను చేస్తారు. నా దగ్గరకు వచ్చి ఎప్పుడెప్పుడూ వాలిపోదామా అని చూస్తారు. నేను కూడా ప్రతి నిమిషం ఆయన ఎవుడు వస్తారా అని ఎదురుచూస్తూ ఆయన

### అక్క పాత్రలో ఊర్మిళ



'ఫిజా' చిత్రంలో రంగప్రవేశం చేసిన దర్శకుడు ఖాలిద్ మహమ్మద్ తదుపరి చిత్రం 'తహజీబ్.' ఈ చిత్రంలో ఈ పేరుతో ఊర్మిళ చేస్తున్నది. ఆమె సోదరిగా దియామిర్జా, తల్లిగా శబానాఖాన్, తండ్రిగా రిషికపూర్, భర్తగా అర్జున్ రాంపాల్ చేస్తున్నారు. తండ్రిది సహజమరణం కాదనీ, హత్య అనీ ఊర్మిళకు అనుమానం. నాటకీయంగా వుండే ఈ చిత్రంలో ఊర్మిళ నటన కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు.

చేసే చిలిపిపనులు తలుచుకుంటూ గడిపేస్తాను. ఆయన వచ్చాకా మేమిద్దరం ఎంత హేపీగా గడపాలా అని ప్లాన్లు వేసుకుంటూ ఉంటే అసలు టైమే తెలియదు. మీకో విషయం తెలుసా అనూషగారూ! అన్నిరోజులు విరహం తర్వాత మేము కలిసి గడిపే ప్రతి క్షణం ఎంత మధురంగా, ఎంత అద్భుతంగా ఉంటుందో చెప్పలేను, అంటున్న కీర్తిని అంతలేసి కళ్లలో ఆశ్చర్యాన్ని నింపుకుని చూస్తూ ఉండిపోయింది అనూష.

ఏమండీ ఎల్లుండి మీరు ఎన్ని గంటలకి బయల్దేరి వెళ్లాలి. అన్నీ సర్దుకుంటారా, నన్ను సర్దమంటారా! అడుగుతున్న అనూషని ఆశ్చర్యంగా చూశాడు వసంత్.

ఏమిటీ! నేను వింటున్నది నిజమేనా అంటూ దుప్పటి సరిచేస్తున్న అనూషని చెయ్యిపట్టి దగ్గరకి లాక్కున్నాడు.

మీరు వింటున్నది నిజమే. నేను మీ అనూనే మాట్లాడాను అంటూ అతని మెడ చుట్టూ చేతులు వేసి దగ్గరగా జరిగింది అనూష.

ఏమిట్రా అనూ నీలో సడన్‌గా ఈ మార్పు. ఇప్పటివరకూ ట్రైనింగ్ వద్దూ, ఏమీ వద్దు అని గొడవ చేసిన దానివి ఇపుడేంటి ఇలా మారిపోయావు. దీనికి కారణం ఏమిటబ్బా అంటున్న వసంత్‌తో

అది తర్వాత చెబుతాను గానీ మీరు రావడం పది రోజులు దాటి ఒక్కరోజు ఆలస్యం అయినా నేను ఊరుకునేది లేదు అంది అనూష.

వసంత్ ట్రైనింగ్‌కి వెళ్లాడు. ఎన్నో జాగ్రత్తలు చెబుతూ వదలలేక, వదలలేక సాగనంపింది అనూష. క్షణమొక యుగంగా గడుపుతూ కళ్లలో వత్తులు వేసుకుని వసంత్ కోసం ఎదురుచూస్తూ ఉండగా అతి కష్టంమ్మీద పది రోజులు గడిచాయి. తిరిగి వచ్చిన వసంత్‌ని చూడగానే పరుగెత్తుకుని వెళ్లి గట్టిగా అతన్ని హత్తుకుపోయింది. ఇంకా అపురూపంగా, ప్రేమగా అనూషని దగ్గరకి తీసుకున్నాడు వసంత్.

రాత్రి వెన్నెల్లో డాబాపైన పడుకున్న అనూష, వసంత్‌లు ఒకరి వడిలో ఒకరు సేద దీరుతుండగా "అన్నట్లు ఈ పదిరోజులు ఎలా గడిపావు అనూ! నాకైతే ఎపుడెపుడు ఇక్కడికి వచ్చి నీ సమక్షంలో వాలిపోదామా అని ఉండేది. నాకే అలా ఉంటే ఇక నీ పరిస్థితి ఎలా ఉంటుందో అనుకునే వాడిని అయినా ఇంతకీ నన్ను ట్రైనింగ్‌కి పంపడానికి హటాత్తుగా ఎలా ఒప్పుకున్నావో చెప్పనే లేదు. ప్లీజ్ చెప్పవా అంటూ అడుగుతున్న వసంత్ ఆ రోజు కీర్తితో మాట్లాడటం, కీర్తి చెప్పిన విషయాలు చెప్పింది అనూష.

ఏమండీ అన్ని రోజులు ఎదురుచూపుల తర్వాత మిమ్మల్ని చూసిన క్షణం నా ఆనందాన్ని వర్ణించలేను. మన మధ్య ప్రేమ ఇంకా ఎక్కువ అయినట్లు అనిపిస్తోంది అంటున్న అనూషని వాత్సల్యంగా చూశాడు వసంత్.

నాక్కూడా అంతే అనూ! "అందుకేనేమో విరహం తర్వాత కలయికలోని ప్రతీక్షణం అతి మధురమని ఎవరో అన్నారు" అన్నాడు వసంత్.

అలా అని ఇంక ముందు ముందు ట్రైనింగ్‌లు అవీ అంటూ నన్ను వదిలి వెళ్లడానికి అనుమతి ఇవ్వబడదు సార్ అంటూ అతన్ని అల్లుకుపోయింది అనూష.

మీ సంపూర్ణ ఆరోగ్యం కోసం




ఉదరకోశం, కాలేయ వ్యాధుల చికిత్సలో భారత దేశంలోనే అతి పెద్దదైన గ్లోబల్ హాస్పిటల్స్, ఆంధ్రప్రదేశ్‌లో కాలేయ మార్పిడి ఆపరేషన్లు చేసే ఏకైక సంస్థ. ఉన్నత శ్రేణికి చెందిన, అపార అనుభవం ఉన్న ప్రత్యేక వైద్యులకు నిలయం ఇది. అత్యున్నతమైన ఆపరేషన్ థియేటర్లు, ఇంటెన్సివ్‌కేర్ యూనిట్ మరియు ల్యాబరేటరీ సేవలను ఒకే చోట అందించే ప్రత్యేక కేంద్రం గ్లోబల్ హాస్పిటల్స్.

మెడికల్ గ్యాస్ట్రో & సర్జికల్ గ్యాస్ట్రో బృందం

మా ప్రత్యేక సేవలు

అత్యున్నత అర్హతలు కలిగిన ఉదరకోశవ్యాధుల నిపుణులు రోజంతా అందుబాటు

ఎండోస్కోపీ / డైలటేషన్స్, కొలనోస్కోపీ / పాలిప్ లిసెక్షన్స్ ఇ ఆర్ సి పి, పాంక్రియాటిక్ & బిలియరీ ఎండోథెరపీ వర్చువల్ కొలనోస్కోపీ / మెటిలిటీ స్టడీస్ అల్ట్రాసౌండ్ / సి టి / సి టి ఎంటిరోక్లయిసిస్ వైరల్ మార్కర్స్ / ఆటో ఇమ్యూన్‌మార్కర్స్

ల్యాప్రోస్కోపిక్ సర్జరీలు

- గాల్‌బ్లాడర్ స్టోన్స్ (పిత్తాశయంలో రాళ్లు) • హెర్నియా (గిలక)
- అపెండిసెక్టమీ • అన్ని ఆధునాతన ఆపరేషన్లు

కోలోరెక్టల్ సర్జరీలు

- ఫిస్టులా, పైల్స్(మొలలు) • స్పింక్టర్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సేవింగ్ • పౌచ్ సర్జరీ • కాన్సర్ సర్జరీలు

అప్పర్ జి ఐ సర్జరీలు

- రాడికల్ గ్యాస్ట్రెక్టమీ • ఈసోఫ్యాగక్టమీ • రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ • ఒబెసిటీ సర్జరీ

అవయవాల మార్పిడి

- కాలేయం • మూత్రపిండాలు • బోన్‌మ్యారో (మూలుగ)

హెపటో బిలియరీ ప్యాంక్రియాటిక్ సర్జరీలు

- కాలేయం సర్జరీ • ప్యాంక్రియాస్ సర్జరీ • బిలియరీ సర్జరీ


డా॥ ఎస్. సి. సమాల్
M.D, D.M. (Gastro).,
మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్


డా॥ ధర్మేష్‌కపూర్
M.D., D.M., MRCP (UK),
హెపటాలజిస్ట్


డా॥ కె. రవీంద్రనాథ్
M.S., FRCS (Edin), FRCS (Glasg)
ల్యాప్రోస్కోపిక్ సర్జన్ & సర్జికల్ జి ఐ


డా॥ వి. మధూర్
M.S., D.N.B.
కోలోరెక్టల్ సర్జన్


డా॥ కె. రమేష్
M.D. (Paeds), MRCP (UK) MRCPCH (UK)
పీడియాట్రిక్ హెపటాలజిస్ట్ & జి ఐ


డా॥ చంద్రశేఖరరెడ్డి
M.D (Paed), D.M (Gastro),
మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్


డా॥ బల్బీర్‌సింగ్
M.S., FAIS
సర్జికల్ జి ఐ ల్యాప్రోస్కోపిక్ సర్జన్


డా॥ కె.శ్రీకాంత్
M.S., M.Ch. సర్జికల్
అంకాలజిస్ట్ & అప్పర్ జి ఐ సర్జన్


డా॥ ఎం. సి. బాలాజీ
M.D. కన్సల్టెంట్ జి ఐ & ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్


డా॥ అరూప్. జె. కలిత
M.D.
కన్సల్టెంట్ జి ఐ రేడియాలజిస్ట్


డా॥కోన ఎస్.ఎల్.కుమారి
M.S., (Gen Sur)
కన్సల్టెంట్ జి ఐ ల్యాప్రోస్కోపిక్ సర్జన్


డా॥కమలాకర్ నాయుడు
M.S., FRCS.,
కన్సల్టెంట్ సర్జికల్ జి ఐ


డా॥ సుష్మా పాత్రా
M.D.
కన్సల్టెంట్ జి ఐ & లివర్ పాథాలజిస్ట్


డా॥ బృందావని
M.Sc, Ph.D.
న్యూట్రీషనిస్ట్


డా॥ వేణుగోపాల్
M.S., FRCS.
కన్సల్టెంట్ సర్జికల్ జి ఐ


డా॥ కె. చంద్రిక
M.S., (Gen. Sur)
కన్సల్టెంట్ సర్జికల్ జి ఐ

EMERGENCY 24 SERVICE

గ్లోబల్ హాస్పిటల్స్

9440434567 24 HRS GASTRO HELPLINE

లకడీకాపూల్, హైదరాబాద్ - 500 004 ఫోన్: 040 - 23244444 (10 లైన్లు) ఫ్యాక్స్: 23244455
ఇమెయిల్: drveeraprasad@globalhospital.net వెబ్ సైట్: www.theglobalhospital.com

గుర్తింపు: సి జి హెచ్ ఎస్, ఇ ఎస్ ఐ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎ పి ట్రాన్స్‌కో, ఆరోగ్య భద్రత, ఎఫ్.సి.ఐ మరెన్నో ఇతర సంస్థలు